తెలుగు రాష్ట్రాల నుంచి ఒకే ఒక్కడు

డిప్యూటీ ఈడిగా కృష్ణమనాయుడుకు పదోన్నతి

విశాలాంధ్ర - అమలాపురం : అంచలంచెలుగా ఒక్కో మెట్టు పైకి ఎక్కుతూ కోనసీమ కుర్రోడుగా కేంద్ర సర్వీస్‌ల్లో గుర్తింపు పొందుతూ గర్వకారణంగా నిలుస్తున్న డిప్యూటీ ఈడిగా కృష్ణమ నాయుడును పలువురు అభినందిస్తున్నారు. అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు కొమ్ముల ధన్వంతరి నాయుడు కుమారుడు కృష్ణమ నాయుడు. ఐఆర్‌ఎస్‌లో ఉత్తీర్ణత సాధించిన వెంటనే ఆయన అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. మంచి అధికారిగా పేరొందిన కృష్ణమ నాయుడు ప్రస్తుతం హైదరాబాద్‌లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల మినిస్టర్ ఆఫ్ ఫైనాన్స్ నిర్వహించిన పరీక్షల్లో 400 మంది అధికారులు రాత, ఇంటర్వ్యూలకు హాజరైతే కేవలం 13 మంది ఎంపికయ్యారు. అందులో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కృష్ణమనాయుడు ఒక్కరే ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ ఈడిగా పదోన్నతి పొందారు. మూడు సంవత్సరాల పాటు ఆయన తమిళనాడులో బాధ్యతలు నిర్వహిస్తారు. కోనసీమలోని అమలాపురంనకు చెందిన కృష్ణమనాయుడుకి పలువురు అభినందనలు చెబుతున్నారు.

మీ ప్రభుత్వంలో రోడ్లు వేయకుండా జగన్‌పై నెడతారా?

విశాలాంధ్ర - జగ్గంపేట : మీ ప్రభుత్వంలో రోడ్లు వేయకుండా జగన్ ప్రభుత్వం పై నెట్టడం ఎంతవరకు సబబు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రటరీ ఒమ్మి రఘురామ్ మండిపడ్డారు. నియోకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో నిర్వహించిన వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుతగా సచివాలయం వద్ద పథకాలు అభివృద్ధి బోర్డును జడ్పీటిసి ఒమ్మి బిందు మాధవి, జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజాలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎంపిడిఓ వసంత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభలో రఘురామ్ మాట్లాడుతూ టిడిపి జగన్ ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. స్థానిక టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సైతం గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమం నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పెద్దాడ రాజబాబు, వైసిపి నాయకులు గొల్లపల్లి శ్రీను, చిట్టిమాని సత్యన్నారాయణ, వార్డు మెంబర్ కాకి సాయి, పలువురు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, వివిధ శాఖల అధికారులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల హెచ్ఎం ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల పట్ల హెచ్ఎం టీవీ రంగ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ పాఠశాలలో సుమారు 1200 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు. సదుపాయాలు లేక పిల్లలు బయట తిరిగేవారు. ఈ స్కూల్‌కి రంగ హెచ్ఎంగా వచ్చి నాలుగు నెలల కాలంలోనే తనదైన శైలిలో స్కూలులో మార్పు తీసుకువచ్చారు. మధ్యాహ్న భోజనం ఎక్కువ మంది తినేలాగా కృషి చేశారు. విద్యార్థి స్కూల్‌కు రాకపోతే వెంటనే ఆ విద్యార్థిని, విద్యార్థుల తల్లి దండ్రులకు సమాచారం ఇవ్వడం జరుగుతుంది. ఎక్కువ రోజులు స్కూల్‌కు రాకుంటే తల్లిదండ్రులను తీసుకుని రమ్మంటున్నారు. ఇలా పాఠశాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వర్తిస్తున్నారు.

రాజోలు కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా శ్రీనివాస్

విశాలాంధ్ర - అమలాపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా అమలాపురం మండలం ఇందుపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది కుడుపూడి శ్రీనివాసరావును నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన 1985 విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పని చేశారు. అమలాపురం కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు నిర్వహించారు. ఆయన గతంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. నేడు రాజోలు నియోజకవర్గ ఇన్‌చార్జిగా తనను నియమించడం పట్ల ఏపీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజుకు, పార్టీ రాష్ట్ర నాయకులు జంగా గౌతమ్‌కు, సుంకర పద్మశ్రీకి, జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయాల్లో డిబ్బీ దొంగతనాలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన మండలంలో ఇటీవల ఆలయాల డిబ్బిలను దొంగలు పగలుగొడుతున్నారు. మంగళవారం రాత్రి దొంగలు నడవపల్లిలోని రామాలయం డిబ్బీ పగలుగొట్టి డబ్బులు దోచుకొని, డిబ్బీని పక్కనే వున్న తుప్పల్లో పారవేశారు. దీనిని స్థానికులు గమనించడంతో విషయం బయటపడింది. కొద్ది రోజులక్రితం ఇదే ఊరిలో మెయిన్ రోడ్డు ప్రక్కనే వున్న మరో గుడి డిబ్బీని దొంగలు పగలగొట్టారు. మంగళవారం రాత్రి గెద్దన పల్లిలో కనకదుర్గ ఆలయం డిబ్బీ, మరో దేవాలయం డిబ్బీని పగలగొట్టారు. ఈ దొంగతనాలు చేసేది. స్థానికులా లేక ఇతర ప్రాంతాలకు చెందినవారా అని గ్రామాల్లో ఆరా తీస్తున్నారు. ఆలయ కమిటీలు ఈ విషయాలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లడం లేదు. దీంతో దొంగలు రెచ్చిపోతున్నారు. గంజాయి, తాగుడుకు బానిసలు అయినవారు ఈవిధమైన దొంగతనాలకు దిగుతున్నారని అంటున్నారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దీక్ష విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పెరవలి : రాష్ట్ర ప్రభుత్వం చేసిన యస్సి,యస్టి నిధుల దారిమళ్లింపుపై చేపట్టిన దీక్ష విజయవంతం చేయాలని నియోజకవర్గ కన్వీనర్ వెన్నపు సుధాకర్ కోరారు. బుధవారం పలువురు బి యస్ పి నాయకులు, కార్యకర్తలు పెరవలిలో కరపత్రాలను ఆవిష్కరించి ప్రజలకు పంచారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి ఇష్టం లేక యస్సి యస్టి నిధులు కోట్ల రూపాయలు దారి మళ్లించిందని అన్నారు.దీనిపై ఈనెల 25వ తేదీ నిడదవోలులో జరిగే రిలే నిరాహారదీక్షకు ప్రతి ఒక్కరు హాజరై ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీ సూపర్ వైజర్‌పై ఉన్నతాధికారుల విచారణ

విశాలాంధ్ర- పెరవలి: అంగన్ వాడి సూపర్ వైజర్ పై వచ్చిన ఆరోపణలపై బుధవారం ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. వివరాలలోకి వెళితే పెరవలి మండలం ఖండవల్లి క్లస్టర్‌లో సూపర్ వైజర్ గా పనిచేస్తున్న వనజాక్షి అంగన్ వాడి కేంద్రాలలో ఉపయోగించే నిత్యావ సర సరుకులు సొంతానికి తరలిస్తున్నారనే విషయంపై గత కొద్దిరోజుల క్రితం ఆరోపణలు వచ్చాయి. సరుకులను తరలిస్తున్న సమయంలో ఖండవల్లి గ్రామానికి చెందిన వాలంటీర్లు ఆమెను నిలదీయడం ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు పలువురు తెలిపారు.దీనిపై బుధవారం కాకినాడ జిల్లాకు చెందిన పిడి కే ప్రవీణ ఖండవల్లి అంగన్ వాడి సిబ్బందిని వాలంటీర్లను విచారణ చేపట్టారు.ఈ విషయంపై ఆమెను విలేఖరులు వివరణ కోరగా సూపర్ వైజర్ పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టి ఆర్ జే డి వారికి నివేదిక అందిస్తామన్నారు.

న్యాయమూర్తి దీపా దైవకృపకు పదోన్నతి

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న దీపా దైవ కృప సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందారు. ఈ పదో న్నతితో పెద్దాపురం కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిగా ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు. దీప దైవకృప ఈ ఏడాది మహిళల సమస్యలపై ఆంధ్ర యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ను స్వీకరించారు. ఈమె పనిచేసిన కాలంలో అనేక కేసులను సమర్ధవంతంగా పరిష్కరించి అందరి మన్ననలు అందుకున్నారు. పదోన్నతి పొందిన దైవ కృపకు కోర్టు సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

యంత్రాలతో కోతలు- వలస కూలీల వెతలు

విశాలాంధ్ర - మండపేట : వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ కారణంగా సన్న, చిన్నకారు రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అందరికీ తెలిసిందే. యాంత్రీకరణ అభివృద్ధికి కారణం అయినప్పటికీ కష్ట జీవుల జీవితాలకు సంకటంగా మారింది. ఒకపక్క విపత్తులు మరోపక్క కరువు, వరదలు తుఫానులు వంటి ఎన్నో సవాళ్ళను వ్యవసాయం ఎదుర్కొంటున్నప్పటికీ దేశ ప్రజలకు పట్టెడన్నం దొరకాలంటే వ్యవసాయ రంగం సస్యశ్యామలంగా ఉండాలి. అన్నపూర్ణగా ఖ్యాతి గడించిన ఆంధ్రప్రదేశ్‌లో వలస కూలీల సమస్య ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. వ్యవసాయ రంగంలో వచ్చిన అనేక మార్పుల కారణంగా భూములను నమ్ముకున్న రైతులు, కష్టాన్ని నమ్ముకున్న కూలీలు ఇతర రంగాలకు వలస పోవడం తరచూ జరుగుతూనే ఉంది. పేదరికం, కరువు, పంట నష్టాలు వంటి వైపరీత్యాలకు గురైన కూలీలు ఇప్పటికీ వలసలు రావడం, పోవడం మనకు తరచూ కనిపిస్తూనే ఉంది. ముఖ్యంగా అన్నపూర్ణ మణి మకుటంగా ఉన్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఈ వలసల ప్రభావం ఎక్కువగా కనిపిస్తూ ఉంటుంది. నవంబర్, డిసెంబర్, మార్చి, ఏప్రిల్ నెలల్లో ఎక్కువగా రైతు కూలీల వలసలు తరచూ కనిపిస్తాయి. పొట్ట చేత పట్టుకుని మండపేట, అనపర్తి, రావులపాలెం, రామచంద్రపురం తదితర ప్రాంతాల్లో ఆదర బాదరాగ తెల్లవారే లేచి పట్టెడన్నం వండుకుని ఓ చేత్తో అన్నం కేరేజీ మరో చేత్తో కొడవలి పట్టుకుని కూలి కోసం ఎదురు చూస్తూ కనిపించే కూలీల మధ్యలో వలస కూలీలు కూడా మనకు కనిపిస్తారు. ఇటీవల విశాలాంధ్ర విలేకరి కూలీలను కలువగా వారి బాధల్ని విన్నవించారు. నర్సీపట్నం, మాడుగుల, తుని ప్రాంతాల నుంచి బ్రతుకు తెరువుకు మండపేట వచ్చామని, ప్రతీ ఏటా దాదాపు వందల సంఖ్యలో వచ్చేవారమని ఈ సారి పనులు తక్కువగా ఉండడంతో కేవలం 20 నుంచి 30 కుటుంబాలు మాత్రమే మండపేట వచ్చామని చెప్పారు. పురుషులకు రూ.800, మహిళలకు రూ.550 కూలీ దొరుకు తుందని తెలిపారు. యంత్రాలు రావడంతో కూలి పనులు తగ్గి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు మాత్రమే కొడవలి పట్టుకు వెళ్తున్నామని పొలంలోకి వెళ్ళాక గడ్డి తీసి గింజలు ఆరబెట్ట మంటున్నారని వ్యవసాయంలో వచ్చిన మార్పులు గద్గద స్వరంతో వివరించారు. గుంపులు గుంపులుగా స్వస్థలాలు విడిచి ఆయా ప్రాంతాలకు తరలి పోతామని కోతల పనులు తగ్గుముఖం పట్టగానే తిరిగి తమ స్వస్థలాలకు వెళ్ళి పోతామన్నారు. తమ ప్రాంతంలో ఇచ్చే కూలి డబ్బుల కంటే తూర్పు గోదావరి జిల్లాలో వచ్చే డబ్బులు గిట్టుబాటు అవుతున్నాయని చెప్పారు. యంత్రాలు రాత్రి పగలు పని చేయడంతో చకా చకా కోత పనులు పూర్తై పోయి యాజమాన్యానికి లాభదాయకంగా మారాయని వివరించారు. పోగేసుకున్న డబ్బులను పండగ పబ్బాలకు ఇతర అవసరాలకు వినియోగించ నున్నట్టు చెప్పారు. ఇక్కడి నుంచి తిరిగి వెళ్ళాక తమ ప్రాంతంలో పనులు ఆదుకుంటాయని, తమ కుటుంబ అవసరాలకు తగినట్లుగా అక్కడ ఆదాయ వన రులు ఉంటాయన్నారు. తమ పిల్లలు చదువు కుంటారని వారి అవసరాలు కూడా కూలీ డబ్బులతోనే సర్దుబాటు చేస్తామన్నారు. ప్రభుత్వాలు కూలీల సంక్షేమం, బాగోగుల కోసం కృషి చేయాలని కూలీలు కోరుతున్నారు. మండపేటలో సందడి సందడిగా కనిపించే వలస కూలీలు ఈసారి అలసి సొలసి నట్టుగా కనిపించారు.

24 గంటల్లో రైతు ఖాతాల్లోకి ధాన్యం సొమ్ములు

కొండగుంటూరు ఆర్బీకేను సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర - రాజానగరం : తూర్పు గోదావరి జిల్లాలో 231 ఆర్బీకేల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఖరీఫ్‌లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు కేవలం 24 గంటల్లో రైతు ఖాతాల్లోకి ధాన్యం సొమ్ములు జమ అవుతున్నాయని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవిలత అన్నారు. మండలంలోని కొండగుంటూరు ఆర్బీకేలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించి పరిశీలించారు. దీనిలో భాగంగా రైతులతో ముఖాముఖి సంభాషించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే క్షేత్ర స్థాయిలో కోతలు ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసి, ఆయా గ్రామాల పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తునట్లు చెప్పారు.క్షేత్ర స్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులు, పంచాయతీ కార్యదర్శి పర్యటించి రైతుల్లో అవగాహన కల్పిస్తున్నట్లు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లాలోని 169 కొనుగోలు కేంద్రాల ధాన్యం కొనుగోలు ప్రారంభం అయినట్లు తెలిపారు. అనంతరం కొండ గుంటూరు ఆర్బికే ను సందర్శించిన కలెక్టర్ అక్కడ రికార్డులను, డేటా ఎంట్రీ వివరాలను టెక్నికల్ అసిస్టెంట్, వ్యవసాయ సహాయకులను వద్దనుండి సేకరించారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, డి ఎమ్ పౌర సరఫరాలు ఎ..కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవ రావు, తహశీల్దార్ పవన్ కుమార్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, రైతులు చిలకలపూడి శ్రీను,నసింశెట్టి చక్రరావు, కొలమూరి లోవరాజు , పిన్నికి నాగేశ్వరరావు, చిలకలపూడి వాసు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి ఏసుబాబుకు ఘన సత్కారం

విశాలాంధ్ర - కాకినాడ : గ్రేడ్-1 కమిషనర్‌గా పదోన్నతి పొందిన కాకినాడ నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం. ఏసుబాబును కార్పొరేషన్ అధికారులు బుధవారం ఘనంగా సత్కరించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావు అధ్యక్షతన జరిగిన సత్కార సభలో వివిధ విభాగాధిపతులు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ సమర్థవంతమైన సేవలతో గుమస్తా నుంచి అంచలంచెలుగా గ్రేడ్-1 కమిషనర్‌గా ఉద్యోగ ఉన్నతి పొందిన ఏసుబాబు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్ మేనేజర్ కర్రి సత్యనారాయణ, లీగల్ అడ్వైజర్ డివిఎస్ఎన్ మూర్తి(మురళి) మాట్లాడుతూ క్రింది స్థాయి ఉద్యోగుల నుంచి అధికారుల వరకు అందర్నీ సమన్వయం చేసుకుంటూ కార్యదర్శి ఏసుబాబు చేసిన సేవలే ఆయనను ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాయని పేర్కొన్నారు. గ్రేడ్-1 కమిషనర్‌గా పదోన్నతి పొందిన కార్యదర్శి ఏసుబాబు మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలిగానని, ప్రమోషన్‌తో ఇక్కడే పని చేసే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, ఏసీపీ నాగశాస్త్రులు, ఈఈలు వెంకటరావు, మాధవి, ఏవో శిరీష్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

రంజిత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు పట్టణానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ పుట్టినరోజు వేడుకలు ఆయన స్వగృహంలో బుధవారం ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా రంజిత్ అభిమానులు తెచ్చిన భారీ కేకును ఆయన కట్ చేశారు. పలువురు ఆయనను పూల బొకేలతోను, గజ మాలలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ తన పట్ల అభిమానంతో ఎంతో దూరం నుంచి వచ్చి తన పుట్టినరోజు వేడుకలకు హాజరు కావడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ వేడుకలలో కొవ్వూరు తెదేపా ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంట మని రామకృష్ణ, రాష్ట్ర తెదేపా ఎస్సీ కమిటీ నాయకులు వేమగిరి వెంకట్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, జిబి చలం, ముప్పిడి రాజు, కొప్పాక జవహర్ నాయకులు, రంజిత్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు హాజరైన అందరికీ అల్పాహార విందును ఏర్పాటు చేశారు.



నేతలకు నల్లమిల్లి దిశా నిర్దేశం

విశాలాంధ్ర - అనపర్తి : బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని బూత్ లెవెల్లో బూత్ ఏజెంట్లు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్య క్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. బుధవారం స్థానిక తమలంపూడి సుధాకర్ రెడ్డి కార్యాలయంలో మండల క్లస్టర్స్, యూనిట్స్, అనపర్తి టౌన్ ఇన్‌చార్జి లతో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి సమావేశమై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకటరామారెడ్డి,జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ మల్లిడి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ఒంటిమి సూర్యప్రకాష్ తదితరులు ఉన్నారు.

పారిశ్రామిక యూనిట్లలో మరుగుదొడ్లు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తప్పని సరిగా ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ కోర్టు హాలులోజరిగింది. సమావేశంలో ముందుగా సింగిల్ డెస్క్ విధానం క్రింద పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల ద్వారా అనుమతులు కోరుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తుల పరిష్కార ప్రగతిని ఆమె అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడచిన త్రైమాస కాలంలో జిల్లాలో వివిధ అనుమతుల కొరకు మొత్తం 221 దరఖాస్తులు అందగా వీటిలో 188 దరఖాస్తులను పరిష్కరించారని, 8 తిరస్కరించగా మిగిలినవి పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న వాటన్నిం టినీ నిర్ధిష్ట గడువులోపు పరిష్కరించాలని, ఈజ్ ఆఫ్ డూయింగ్ రాంకింగ్‌లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని అధికారులను కోరారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ యూనిట్ల స్థాపనను ప్రోత్సహిస్తూ 10 మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు, 2 సర్వీస్ యూనిట్లకు వెరసి 12 పరిశ్రమలకు పెట్టుబడి, విద్యుత్, పన్నులు, స్టాంపు డ్యూటీ, వడ్డీ రాయితీల క్రింద 48 లక్షలు 43 వేలు మొత్తాన్ని ప్రోత్సాహకాలుగా అందించామన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం మహిళలు పని చేస్తున్న పరిశ్రమలలో వాష్ రూమ్‌లు, చైల్డ్ ఫీడింగ్, చైల్డ్ కేర్ రూమ్ లు తప్పనిగా ఉండాలని, జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో ఈ సదు పాయాలు కల్పించి, ఫోటోలతో నివేదికను సమర్పించాలని ఫ్యాక్టరీస్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం టి. మురళి, ఏడీ కె. కృష్ణారావు, ఎల్‌డీఎం సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్, డీపీవో కె. భారతి సౌజన్య, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఆలమూరు : మండల కేంద్రమైన ఆలమూరులో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల అధ్యక్షులు తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన ఎంపీడీవో కే జాన్ లింకన్ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై సర్పంచులు, ఎంపిటిసిలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ 2024-25 సంవత్సరానికి సంబంధించి మండల బడ్జెట్ రూ.58,60, 90,000 ఆదాయానికిగాను రూ.58, 60,70,900లు వ్యయము చూపగా మిగులు రూ.19,100 బడ్జెట్ ఉన్నట్లు ప్రగతి నివేదికను చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు. మండలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలుతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ప్రతినిధులు వివరించగా సత్వరమే పరిష్కరిస్తామని అధికారులు సూచించారు. జెడ్పీటీసీ తోరాటీ సీతామహాలక్ష్మి, ఏఎంసి చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, తహసీల్దార్ ఐపి శెట్టి, ప్రజా ప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

విశాలాంధ్ర - సామర్లకోట : విశాఖపట్నంలో విద్యార్థులు ప్రయాణిస్తున్న వాహనానికి జరిగిన ప్రమాద నేపథ్యంలో సామర్లకోట పట్టణంలో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు బుధవారం నిర్వహించారు. సామర్లకోట పట్టణ పరిధిలోని స్టేషన్ సెంటర్లో ఉన్న మూడు ఆటో స్టాండుల వద్ద, మెహర్ కాంప్లెక్స్ సెంటర్ వద్ద పాఠశాల విద్యార్థుల కోసం నడుపుతున్న ఆటో డ్రైవర్లతో మాట్లాడి అవగాహన కల్పించారు. విశాఖపట్నంలో కేవలం ఒక ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అనేకమంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారన్నారు. వారిలో కొందరు పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం వచ్చింద న్నారు. అలాంటి ప్రమాదాలు స్థానికంగా జరగకుండా ప్రధానంగా ఆటో డ్రైవర్లు చిన్నపిల్లల విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. ఎలాంటి ప్రమా దాలు చోటు చేసుకున్న ఎవరిని ఉపేక్షించేది లేదని ట్రాఫిక్ ఎస్ఐ అడపా గారగారావు, లా అండ్ ఆర్డర్ ఏఎస్ఐ మూర్తిలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రాజు, కానిస్టేబుల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

నా యొక్క హెచ్ 8857985 నెంబరు గల పాస్‌పోర్టును ది.02-11-2023న కొత్తపేట, బాబానగర్‌లో మా ఇంటివద్ద నుండి కొత్తపేట బస్టాండు సెంటరుకు వచ్చేసరికి నా ఒరిజినల్ పాస్‌పోర్టు గల బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రసుకు తెలుపగలరు.

మెట్టి వెంకటలక్ష్మి,
భర్త: సాదే నాగూరు
కొత్తపేట - 533223, కొత్తపేట మండలం,
డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 83412 75041

D.R.K.REDDY COLLEGE OF PHYSICAL EDUATION
(Affiliated to Adikavi Nannaya University)
Gollala Mamidada, E.G.Dt.,(AP), Phone:0884-2319568
Website: www.drkreddyphysicaleducation.org

B.P.Ed. & D.P.Ed. UNFILLED/CATEGORY – B SEATS ADMISSIONS 2023-24

Few Unfilled/Management (Category – B) quota seats are available in both B.P.Ed. and D.P.Ed. Courses. Eligible candidates may attend the institutional Spot Admissions in the college on or before 27-11-2023 with all original certificates & necessary fee.

Contact: 9573545333, 9052019109

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

మారిన వాతావరణం - ఆందోళనలో రైతులు

- నిలిపివేసిన వరి కోతలు

విశాలాంధ్ర - సీతానగరం: మారిన వాతావరణంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 4500 ఎకరాల్లో ఖరీఫ్ వరి పంట రైతులు సాగు చేశారు. నవంబర్ నెల కావడంతో చాలా వరకు పంట చేతికొచ్చే సమయమైంది. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో రైతులకు ఆశాజనకంగా దిగుబడులు అవుతున్నాయి. దానికి తోడు బహిరంగ మార్కెట్లో ధాన్యం ధర సైతం మద్దతు ధరకు దగ్గరగా ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకూ బాగానే ఉన్నా గత రెండు రోజులుగా వాతావరణం మేఘావృతమై అక్కడక్కడ చెదురు మదురు జల్లులు పడడంతో వరి పంట నేలకొరుగుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యాన్ని రక్షించుకునేందుకు రైతుల పాట్లు

విశాలాంధ్ర -కొవ్వూరు : తుపాను ప్రభావంతో వరి పండించిన రైతాంగం గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. రెండు రోజులుగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. మబ్బులుతో చెదురు మదురు వర్షం కురుస్తున్నది. రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని జాగ్రత్త పెట్టటంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని వర్షంలో తడవకుండా ఉండేందుకు బరకాలను కప్పి కాపాడుతున్నారు. హఠాత్తుగా మంగళ వారం ఎక్కువగా వర్ష రావటంతో ధాన్యాన్ని రక్షించుకోవడం కోసం తంటాలు పడ్డారు. బుధవారం కూడా ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు పడడంతో ధాన్యం రైతులు ఆందోళనలో ఉన్నారు.

ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర - రాజమహేంద్ర వరం రూరల్ : ది.ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. హెడ్ ఆఫీస్ భవనంలో బుధవారం పాలకవర్గ కమిటీ చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, కమిటీ సభ్యుల సమక్షంలో ప్రమాదంలో మరణించిన బ్యాంకు మెంబర్లు అనంతరపు వెంకట రావు, సంగం శ్రీనివాస్ లకు చెందిన నామిని లకు గ్రూప్ జనతా పర్సనల్ ఆక్సిడెంట్ పాలసీ ద్వారా ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కు ఒక్కొక్క సభ్యుని కుటుంబానికి రూ.1,00,000 అందజేశారు. ఈ సందర్భంగా కోట గుమ్మం బ్రాంచి షిఫ్టింగ్ కొరకు తీసుకున్న కొత్త ప్రదేశంలో జరుగుతున్న పనులను కమిటీ చైర్ పర్సన్, సభ్యులు పరిశీలించారు. అనంతరం బ్యాంకు ఎన్ పి ఏ, ఇతర అంశములు చర్చించినట్టు తేజ్ భరత్ పేర్కొన్నారు. జేసీ వెంట ది ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కార్యదర్శి కె. స్వరాజ్య లక్ష్మి ఉన్నారు.

జాతీయస్థాయి సపక్తక్రా పోటీలకు వర్షిణి

విశాలాంధ్ర-దేవరపల్లి : : జాతీయ స్థాయి సపక్తక్రా పోటీలకు దేవరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడాకారిణి కల్లేపల్లి వర్షిణి ఎంపికైంది. ఇటీవల రాష్ట్రస్థాయి సపక్తక్రా బాలికల పోటీలలో రాష్ట్రస్థాయిలో వర్షిణి బంగారు పతకం సాధించింది. రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన వర్షిని డిసెంబర్ 2 3 4 5 తేదీలలో బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగే జాతీయస్థాయి సపక్తక్రా పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుండి హాజరవుతుందని దేవరపల్లి హై స్కూల్ పిడి ఓరిగంటి నాగరాజు తెలిపారు బుధవారం నాడు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారిణి కల్లేపల్లి వర్షిణిని ఘనంగా అభినందించారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి. శ్రీలక్ష్మి, పీడీ ఓరుగంటి నాగరాజు, పీఏటి లక్ష్మణరావు, ఉపాధ్యాయులు యు.శంకరుడు, మాధవరపు లక్ష్మీనారాయణ, విష్ణుభట్ల వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు

మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర

విశాలాంధ్ర-దేవరపల్లి: వైయస్ జగన్మోహన్ రెడ్డి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు విజయనగరం జిల్లా శృంగవరపు కోట మండలం బొడ్డవల గ్రామం నుంచి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర బుధవారం దేవరపల్లి చేరుకుంది. దేవరపల్లిలో వైసీపీ నేతలు కవల శ్రీనివాస్, పచ్చ రాంగోపాల్, కడిమి రాజు స్వాగతం పలికారు. మండలంలో కృష్ణపాలెం గ్రామంలో గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రఘురాజు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ పెద్ద తిరుపతి నుంచి పాదయాత్ర ప్రారంభించామని తెలిపారు. నవంబర్ 8వ తేదీన వడ్లవల గ్రామం నుండి పాదయాత్ర ప్రారంభించామని డిసెంబర్ 21వ తేదీ పెద్ద తిరుపతి చేరుకుని స్వామివారిని సందర్శించుకుంటామని తెలిపారు కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ జనార్దన్ రావు మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ కృష్ణ పాలెం ఎంపీటీసీ సత్తి జగదీశ్వర్ రెడ్డి సాయి ఈశ్వర్ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంవత్సరాంతానికి ఊడ్పులు పూర్తి కావాలి

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: రానున్న రబీ సీజన్‌కు సంబంధించి ఊడ్పులు డిసెంబర్ 31 తేదీ నాటికి పూర్తి కావాలని ఉండ్రాజ వరం మండలం వ్యవసాయ అధికారి ఎం. విశ్వాసరావు రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని చివటం ఆర్‌బికె సెంటర్లో ఏర్పాటు చేసిన రైతులకు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మార్చి 31వ తేదీకి కాలువలు బందు చేయడం జరుగుతున్న కారణంగా మండల రైతులు డిసెంబరు చివరినాటికి నాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. పి ఆర్ 126, ఎక్స్ ఎల్ 10 వరి సివిల్ సప్లై సంస్థ కొనుగోలు చేయని కారణంగా రైతులు ఆయా రకాల పైరు నాటకుండా ఉంటే మంచిదన్నారు. ఫెర్టిలైజర్ లభ్యత గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ అధ్యక్షులు కొఠారు సత్యనారాయణ, కూనపరెడ్డి నరసింహారావు, మన్నె త్రిమూర్తులు, మట్టా పరమేశు, తదితర గ్రామ రైతులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ రేష్మ తదితరులు పాల్గొన్నారు.

శబరిమల కొండపై టిడిపి జెండా

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరంనకు చెందిన తెలుగుదేశం పార్టీ నేత శబరిమల కొండపై టిడిపి జెండాను ఎగరవేశారు. చంద్రబాబుకు హైకోర్టులో బెయిల్ మంజూరు చేయడంతో ఆనందం వ్యక్తం చేస్తూ కొండ ఎక్కుతుండగా బెయిల్ మంజూరు విషయం తెలియడంతో కొండ ఎక్కుతూ టిడిపి జెండాను చేత పట్టుకుని ఆనందాన్ని తెలియజేశారు.

క్రీడల్లో రాణిస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్: విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని దడగ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సి.హెచ్ చంద్రశేఖర్ అన్నారు. ఇటీవల పాఠశాల విద్యా ర్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రతిభ సాధించిన 9వ తరగతి చదువుతున్న ఊబా వెంకటేష్ను ఉపాధ్యాయులు బుధవారం

అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యతోపాటు ఎంచుకున్న క్రీడా రంగంలో విజయం సాధించేవరకు కృషి పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. క్రీడల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులకు పాఠశాల తరపున పూర్తి సహకారం అందిస్తామ న్నారు. క్రీడల్లో రాణిస్తే చదువుకున్న పాఠశాల, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులతో పాటు జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతీ రోజు కొంత సమయం క్రీడలు, వ్యాయామం, యోగా చెయ్యడం ద్వారా మానసిక వత్తిడి నుండి విముక్తి లభిస్తుందన్నారు. శారీరక, మానసిక ధృఢత్వం కొరకు ప్రతీ విద్యార్థి క్రీడా పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణిస్తే ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలు సులభంగా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది, గ్రామస్తులు వెంకటేష అభినందించారు.

రైతులకు నాణ్యమైన ట్రాక్టర్లు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : రైతులకు నమ్మకమైన ట్రాక్టర్లను అందించడమే మహీంద్రా షోరూమ్ లక్ష్యమని మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్ అధినేత నేరెళ్ళ వశిష్టఅన్నారు. స్థానిక రామచంద్రా పురంలోని మహీంద్రా షోరూమ్ వద్ద జంగారెడ్డిగూడెం షోరూమ్ సేల్స్ మేనేజర్ ఆకుమర్తి రామారావు అధ్యక్షతన రైతు సదస్సు

నిర్వహించారు. జంగారెడ్డిగూడెం డివిజన్ లోని వివిధ మండలాలకు చెందిన 300మంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు .ఈ సందర్భంగా ఇటీవల దసరా,సందర్భంగా నిర్వహించిన డ్రాలో గెలుపొందిన రైతులకు 4 ద్విచక్ర వాహనాలు,4 ఎల్. ఈ డి టీవీ లు,4 ఇన్వర్టర్ లు,70 ప్రత్యేక బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా ట్రాక్టర్స్ సేల్స్ మేనేజర్ టి.ఎం.రామకృష్ణ,సుదర్శన్,రైతులు,షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

జన సైనికులకు అండగా పార్టీ

విశాలాంధ్ర-వీరవాసరం: ప్రజలకు, కార్యకర్తలకు అండగా జనసేన పార్టీ ఉంటుందని నియోజక వర్గ ఇన్‌చార్జి కొటికలపూడి గోవిందరావు తెలిపారు. మండలంలోని మత్స్యపురి, పంజావేమవరం గ్రామాలకు చెందిన జనసేన క్రియాశీల సభ్యులు కొందరు గాయపడగా వారికి మెడికల్ ఖర్చుల నిమిత్తం పార్టీ నుంచి వచ్చిన

ఇన్సూరెన్స్ చెక్కులను స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న నాయకులను, కార్యకర్తలను ఆదుకునేందుకు తమ పార్టీ ముందుంటుంద న్నారు. అనంతరం మండలంలో కొన్ని గ్రామ కమిటీలను నియమించి వాళ్ళకి నియామక పత్రం అందచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల బాలాజి, నాయకులు బండి రమేష్ కుమార్, ఎంపీటీసీలు విజయలక్ష్మి, ఇందిరా, మోపిదేవి విశ్వేశ్వరరావు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాలధారణ భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-ఉండి: మాల ధారణ భక్తులు బిక్ష సౌకర్యార్థమే ఈ షెడ్డు నిర్మాణం చేయడం జరిగిందని ఉండి పంచాయతీ ఉప సర్పంచ్ గొట్టు ముక్కల కళ్యాణ వర్మ తెలిపారు. మండల కేంద్రమైన ఉండి కృష్ణమ్మ చెరువు ప్రక్క తన మిత్రుడు సాగిరాజు శ్రీహరి రాజు తో కలిసి రూ. 6.50 వ్యయంతో రేకుల షెడ్డు నిర్మించి

మాల ధరించిన అయ్యప్పలకు, భవానీలకు, శివ స్వాములకు బిక్ష ఏర్పాటు చేసేందుకు నిర్మించడం జరిగిందని వారు అన్నారు. ప్రతి సంవత్సరం భవానీలు, అయ్యప్పలు శివ స్వాములు ఎంతమంది వచ్చినా బిక్ష పెట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల వరకు బిక్ష ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. రెండు దాటిన తర్వాత వచ్చిన భక్తులకు కూడా బిక్ష సౌకర్యం ఉన్నదన్నారు. ఇంటిదగ్గర కుదరక బిక్ష ఇబ్బంది పడుతున్న భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - పెనుమంట్ర: పెనుగొండ ఈపీడీసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయం నందు ఈనెల 24తేదీన శుక్రవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు నర్సాపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సురేష్ కుమార్ తెలిపారు. వినియోగదారుల ఫోరం చైర్మన్ విశ్రాంత న్యాయమూర్తి బి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో వినియోగదారులు విద్యుత్ సమస్యలను వినియోగదారులు పరిష్కరించుకోవచ్చు అన్నారు.

గిరిజనులకు ఉచితంగా గ్యాస్ పంపిణీ

విశాలాంధ్ర -జీలుగుమిల్లి : తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉండి ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్ లేనివారికి ఉచితంగా హెచ్.పీ గ్యాస్, బండ ఇవ్వనున్నట్లు తాటి ఆకులగూడెం ఎంపీటీసీ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సున్నం సురేష్ తెలిపారు

బుధవారం దర్భ గూడెం పంచాయతీ పాత పండు వారి గూడెం గ్రామంలో ఉచితంగా గ్యాస్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి యువజన పథకం క్రింద హెచ్పీ గ్యాస్ వారి ఆధ్వర్యంలో గిరిజనులకు తెల్ల రాసిన కార్డు కలిగి ఉండి ఇప్పటివరకు ఏ విధమైన గ్యాస్ కనెక్షన్లు లేనివారికి హెచ్.పీ గ్యాస్ వారు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు మండలంలోని అర్హులైన గిరిజనులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో దర్భ గూడెం సర్పంచ్ సున్నం ఉషారాణి హెచ్.పీ గ్యాస్ ప్రతినిధులు పైద దుర్గమ్మ పైదా జగదీష్ గిరిజనులు స్థానికులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-భీమడోలు: కార్తీకమాసం గోదావరి కాలువ స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి వ్యక్తి మృతి చెందిన ఘటన భీమడోలు మండలం పాతూరులో జరిగింది. బుధవారం పాతూరు రేవులో సూరప్పగూడెం

గ్రామానికి చెందిన చామర్తి శ్రీనివాసరావు కార్తీకమాసం సందర్భంగా కాలువస్నానానికి వచ్చి రేవు స్నానం చేసే క్రమంలో ప్రమాదవశాత్తు జారి కాలువలో కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న భీమడోలు ఫైర్ ఆఫీసర్ నాగరాజు , ఫైర్ సిబ్బంది స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికితీసారు. కాలువరేవుకి పది అడుగుల దూరంలోనే మృతదేహం లభించింది. శ్రీనివాసరావు మృతితో ఆ ప్రాంతం బంధువుల రోదనలతో మిన్నంటింది.

కేంద్ర పథకాలు అందరికీ అందేలా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి ఎండి రజాఉల్లా తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వికసిత్

భారత్ సంకల్ప యాత్రపై బుధవారం అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చూడటం, పథకాలు పొందిన వారు వాటిని ఎలా ఉపయోగించుకుంటున్న న్నది వారి ద్వారానే తెలియజేయాల్సి ఉందన్నారు. గ్రామాల్లో వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని గుర్తించి సన్మానించాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్నికార్యక్రమాలు నిర్వహించ బడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి లక్ష్మి, ఎంపీడీవో మంగా కుమారి, విద్యాశాఖాధికారి ఎస్.కళ్యాణి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

లక్షల వ్యయం తుక్కులో కలిసి పోవాల్సిందేనా..!

- రూ.లక్షలు పోసి.. గాలికి వదిలేసి !
- చెత్త సేకరణ రిక్షాలు తుప్పుపట్టిపోతున్నా పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-వీరవాసరం : వీరవాసరం మేజర్ పంచాయతీలో నెలకొన్న పలు సమస్యలను గాలికొదిలేసి పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయలు పోసి గ్రామాల్లో చెత్త సేకరణ కోసం కొనుగోలు చేసిన రిక్షాలు వినియోగంలోకి రాకుండానే తుప్పుపట్టి ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. రూ. లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన రిక్షాలు కళ్ల ముందే తుప్పుపట్టి పోతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజల సొమ్ము వృధాగా పోతున్నా అధికారులు పట్టించుకో కుండా, ప్రజల సమస్యలు గాలికొదిలేసి కాలక్షేపం కోసం పంచాయతీకి వచ్చి వెళుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వీర వాసరం గ్రామానికి కేటాయించిన చెత్త తరలింపు రిక్షాలు నెలల తరబడి మూలన పడి ఉన్నాయి. గ్రామంలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు రిక్షాలు, డబ్బాలను ప్రభుత్వం స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం కింద గ్రామాలకు సరఫరా చేసింది. కొన్ని గ్రామాల్లో సిబ్బంది లేకపోవడంతో ఇవన్నీ వృథాగా మారాయి. వీరవాసరం పంచాయ తీకి కేటాయించిన రిక్షాలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తుప్పుపట్టిపోతు న్నాయి. పంచా యతీల్లో చెత్త సేకరణకు అవ సరమైన సిబ్బంది ఉన్నారా.. లేదా అని చూడకుండా కొందరు గుత్తేదారులకు లబ్ధి చేకూర్చేలా ఏటా జిల్లా స్థాయిలో రిక్షాలు కొనుగోలు చేసి వాటిని పంచాయతీలకు అంటగడు తున్నారు. వినియోగించే పరిస్థితి లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయి. గతేడాది వందల సంఖ్యలో రిక్షాలు సమ కూర్చారు. పంచాయతీల నిధుల నుంచి వీటికి సంబం ధించిన బిల్లుల చెల్లిం పులు పూర్తి చేశారు. ఇవి వచ్చే నాటికే అంతకు ముందు ఏడాది మంజూరు చేసిన రిక్షాలు మూలకు చేరాయి. కొన్ని గ్రామాల్లో రిక్షాలను ఒక్కసారి కూడా వినియోగించిన దాఖలాలు లేవు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర సమర్థవంతంగా నిర్వహించాలి

శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి

విశాలాంధ్ర-భీమడోలు: చక్కటి ప్రణాళిక సమన్వయంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర సమర్థవంతంగా నిర్వ హించాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి ఆదేశించారు.

భీమడోలు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహణపై మండలంలోని వివిధ శాఖల అధికారులు, సచివాలయాల వాలంటీర్లతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వాటిని గ్రామస్థాయిలో నిర్వహించే వికసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వాటా ఉన్న అన్ని పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఇంకా పథకాలు లబ్ధి పొందని వారిని గుర్తించి వారికి కూడా పథకాలు అందే విధంగా చొరవ చూపాలన్నారు. జిల్లా పరిషత్ సీఈవో కెఎస్ఎస్ సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలను వివరించారు. గ్రామస్థాయిలో స్వాగత, సాంస్కృతిక ,ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కే ఖాజావలి, డి ఎల్ డి ఓ, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ సి సత్యనారాయణ, ఐసిడిఎస్ పిడి పద్మావతి , పశు సంవర్ధక శాఖ జేడీ నెహ్రూ బాబు, తహసీల్దార్ ఇందిరాదేవి,ఎంపీడీవో పద్మావతి దేవి,తదితరులు పాల్గొన్నారు.

మమ్మల్ని సర్పంచ్‌లుగా గుర్తించండి

విశాలాంధ్ర-పెంటపాడు: పెంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి హైమావతి అధ్యక్షతన పెంటపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో

ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో గ్రామాల్లో సర్పంచులను గుర్తించడం లేదంటూ బుధవారం పెంటపాడు మండల సమావేశానికి విచ్చేసిన ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ వద్ద పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ అతిథులుగా దర్శిపరు సర్పంచ్ కోలా శేషవేణి, యానాలపల్లి సర్పంచ్ హాజరయ్యారు. కొత్త పింఛన్లు పంపిణీ సచివాలయాల ప్రారంభోత్సవానికి తమను ఆహ్వానించడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా ముప్పిడి మాట్లాడుతూ మీ సమస్యలను పరిష్కరించే దిశగా ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్తా నని సర్పంచులకు తగిన సముచిత న్యాయం కల్పించాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల ఎంపీపీ దాసరి హైమావతి, పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, పెంటపాడు మండలం వైస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావు, పెంటపాడు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, పెంటపాడు సర్పంచ్ తాడేపల్లి చంద్రకళ, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

ఘనంగా బలరాముని పూజాక్షతలు ఊరేగింపు

విశాలాంధ్ర -ఉండి: అయోధ్య బలరాముని పూజాక్షతలు ఊరేగింపు కార్యక్రమాన్ని ఉండి మెయిన్ సెంటర్ లోని రామతీర్థ క్షేత్రం నుండి శివాలయం వరకు ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. శివాలయంలో ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు సన్నిధిరాజు శేషగిరి, సన్నిధి రాజు చలపతిరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ

అర్చకులు సన్నిధి రాజు చలపతిరావు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరం ప్రారంభోత్సవం జనవరిలో జరుగుతుందని అయోధ్య నుండి ప్రతి జిల్లా కేంద్రాలకు పూజ అక్షతలు పంపించడం జరిగిందని అక్కడి నుండి నేడు రామతీర్థ క్షేత్రానికి అక్కడినుండి శివాలయానికి ఊరేగింపుగా తీసుకురావడం జరిగిందని నేటి నుండి నాలుగు రోజులు పాటు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నల్లా సత్య కృష్ణ కిరణ్ ప్రసాద్ ను గ్రామ పెద్దలు గుండాబత్తుల సుబ్బారావు, కొమ్మన నాగబాబు, మానే ప్రసాద్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సూరవరపు వెంకటాచార్యులు, శశి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఖండాపు శ్రీనివాసరావు, ఏడిద నెహ్రూ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా నల్లా సత్య కృష్ణ కిరణ్ ప్రసాద్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కానీ అయోధ్య బలరాముని పూజాక్షంతలు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రముఖులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వైసీపీ నుండి టిడిపిలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర - గోకవరం : గోకవరం మండలం గోకవరం గ్రామంలోని ఎరకల దిబ్బకాలనీ (ఇందిరమ్మ కాలనీ) కి చెందిన వైసీపీకి చెందినవారు టిడిపిలో చేరారు. మైనార్టీలు, దళితులు వైయస్సార్

కాంగ్రెస్ పార్టీని వీడి జ్యోతుల నెహ్రూ నాయకత్వాన్ని బలపరుస్తూ తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలతో సాదర స్వాగతం పలికారు. మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసి బాబు, ఎస్సి సెల్ రాష్ట్ర సెక్రెటరీ గునిపే భరత్ ఆధ్వర్యంలో వీరందరూ జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ.. రాబోయేది టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వమేనని విజనరీ నాయకుడు చంద్రబాబు, పోరాటయోధుడు పవన్ కళ్యాణ్ తో కలిసి సంక్షేమ ప్రభుత్వాన్ని అందించబోతున్నారని అన్నారు.

మణిరత్నంను పరామర్శించిన కందుల దుర్గేష్

విశాలాంధ్ర - గోకవరం : గోకవరం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఉంగరాల మణిరత్నం ను జనసేన పార్టీ ఉభయగోదావరి జిల్లాల అధ్యక్షుడు కందుల దుర్గేష్ పరామర్శించారు.మణిరత్నంపై

దాడికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై స్టేట్ సమన్వయ కమిటీ సమావేశంలో ప్రస్తావిస్తానని బాధితుడికి ఆయన హామీ ఇచ్చారు. పొత్తు ధర్మంలో భాగంగా తెదేపా జనసేన నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు గౌరవించుకోవాలన్నారు. తప్పకుండా మణిరత్నంకు న్యాయం జరుగుతుందని జన సైనికులకు కందుల దుర్గేష్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దాసపాటి సుబ్బారావు, గండేపల్లి మండల అధ్యక్షుడు గోన శివ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘాల మహా ధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కాజులూరు : రైతు సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 27, 28వ తేదీలలో విజయ వాడలో జరుగనున్న

మహాధర్నాను రైతులందరూ విజయవంతం చెయ్యాలని ఎపి కౌలురైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మహాధర్నా మండల కన్వీనర్ వల్లు రాజబాబు అన్నారు. ఈ మేరకు బుధవారం సీపీఎం నాయకులు మండల గ్రామాలలో పర్యటించి కరపత్రాలు, గోడ పత్రికలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాజులూరులో రాజబాబు మాట్లాడుతూ అఖిల భారత రైతు సంఘాలు ఢిల్లీలో చేపటిన భారీ ఆందోళనలకు ప్రధాని నరేంద్రమోదీ దిగివచ్చి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని ఇది జరిగి రెండు సంవత్సరాలు కావస్తున్న ఒక్క డిమాండ్ కూడా అమలు కాలేదన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ తీరును నిరశిస్తూ మహాధర్నాకు అఖిల భారత రైతు సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. రైతులందరూ అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు సలాది నారా యణ, నామ వీరన్న, యాళ్ళ శ్రీనివాసు, దేవు సత్యనారాయణ, పేపకాయలు సుబ్బారావు, దొరబాబు, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన రాజశ్యామల యాగం

విశాలాంధ్ర - సీతానగరం/రాజానగరం: వేదపండితుల మంత్రోశ్చర ణతో బుధవారం రాజశ్యామల యాగం ప్రారంభమైంది. రాజానగరం నియోజకవర్గ పరిధిలో కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి బత్తుల బలరామ కృష్ణ వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో యాగం ప్రారంభమైంది. ఈ యాగం 22 నవంబర్ నుండి 27 నవంబర్ వరుకూ జరుగుతుంది. శ్రీ శతకుండాత్మక, మహారుద్ర, శతసహస్ర మహాచండీ సహిత శ్రీ రాజశ్యామల యాగం మొదటి రోజులో భాగంగా ఈ రోజు అశేష భక్తజనం నడుమ శ్రీ షోడశ మహాగణపతి హెూమంతో ఘనంగా ప్రారంభించారు. అలగే యాగం వచ్చిన భక్తులకు అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో తోట పవన్ , ప్రత్యూష దేవి దంపతులు, వేద పండితులు, యాగ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

సురేష్ కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-దేవరపల్లి: జనసేన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని సేవలందించిన కోట సురేష్ ఇటీవల ప్రమాదా

నికి గురై మృతి చెందారు. ఆ కుటుం బాన్ని ఆదుకోవటానికి బుధవారం దేవరపల్లిలో సురేష్ ఇంటికి వెళ్లి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి సువర్ణ రాజు మాట్లాడుతూ తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు అని శెట్టి గంగరాజు కంబాల సత్తిబాబు సూరిశెట్టి బాలు జాజిమొగ్గల శ్రీనివాస్ అడబాల మణికంఠ నిజంపూడి నాగరాజు తంగెళ్ల గంగాధరం మాటూరి నాని కవల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని భవన నిర్మాణం నిలిపివేత

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని గేటు సెంటర్లో ప్రధాన రహదారి పక్కన పూర్తిస్థాయిలో సరైన అనుమతులు లేకుండా నిర్మిస్తున్న గువ్వాల శ్రీనివాస్ అపార్ట్మెంట్ భవనం పనులను జిల్లా ఉన్నతాధికారులు నుండి అనుమతులు వచ్చే వరకు పనులు నిలుపుదల చేయాలని కాట్రేనికొన పంచాయతీ సెక్రటరీ కె. శ్రీనివాస్‌కు నోటీసులు జారీ చేశామన్నారు. ఈ నెల 20వ తేదీన పక్క స్థల యజమాని ఆకాశం శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో పిర్యాదు చేశారు. ఈ మేరకు పూర్తి వివరాలు సేకరించి తగు చర్యలు తీసుకోవాలని నివేదికను సమర్పించమని కలెక్టర్ ఆదేశించారు. అనుమతులు లేకుండా ఇటీవల కాలంలో నిర్మించిన గృహ యాజమాను లపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.

వైసీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - కిర్లంపూడి : రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపైనా ఉందని కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ అధ్య క్షుడు తోట రవి అన్నారు. బుధ వారం కిర్లంపూడి మండలం ఎస్ తిమ్మాపురం గ్రామంలో ఏపీ నీడ్ వైఎస్ జగన్ కార్యక్రమాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల

చంటిబాబు ఆదేశాల మేరకు, సర్పంచ్ మందేటి వీరలక్ష్మి, వైసీపీ నాయకులు వనపర్తి వీరభద్రరావు పలువురు వైసిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించడమే కాకుండా, ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ తోట రవి పాల్గొని మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోట గాంధీ, వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ సంఘన వెంకటేశ్వరరావు, సర్పంచ్ మందేటి వీరలక్ష్మి, వనపర్తి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణునిపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్

విశాలాంధ్ర - గోకవరం : మండలంలోని కృష్ణుని పాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబు పాల్గొని నాయకులతో కలిసి సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే డిజిటల్ బోర్డును

ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు గ్రామంలో సుమారు 16 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. 80 లక్షల రూపాయలతో డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మాణం, మరో 80 లక్షల రూపాయలు తో నాడు నేడు స్కూల్ అభివృద్ధి పనులు, 20 లక్షల రూపాయలతో సంజీవ్ నగర్‌లో ఇంటింటి కుళాయి, రెండో విడతగా 20 లక్షల రూపాయలతో కృష్ణునిపాలెం, 10 లక్షల రూపాయలతో కొత్తూరు గ్రామాల్లో ఇంటింటికుళాయి నిర్మించారు. రామన్నపాలెంలో రూ.8 లక్షలు, వెంకటాపురంలో రూ.8 లక్షలు, చెన్నూరులో రూ.8 లక్షలతో ఇంటింటి కుళాయిలు నిర్మించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, వైయస్సార్ పార్టీ మండలకన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మహారాణి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : రాజా వత్సవాయి బుచ్చి సీతాయ్యమ్మ జగపతి బహుదూర్ మహారాణి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్‌లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహలక్ష్మి అన్నారు. మహారాణి 188వ వర్ధంతి

వేడుకలు బుధవారం మహారాణి సత్రం కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాణి ఆశయాలను సత్రంలో తూచా తప్పకుండా పాటించడం అభినందనీయ మన్నారు. 1882లో స్థాపించిన సత్రం దినదినాభివృద్ధి చెంది బాటసారులకు, విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. తొలుత మహారాణి విగ్రహానికి ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్లు సాయి ప్రసాద్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అపోలోలో అధునాతన రోబోటిక్ రేడియో సర్జరీ సిస్టమ్

విశాలాంధ్ర-రాజమండ్రి: ఆరోగ్య సంరక్షణలో మరో కొత్త శకానికి నాంది పలుకుతూ, అపోలో క్యాన్సర్ సెంటర్, చెన్నై దక్షిణాసియాలో మొట్టమొదటి సైబర్‌నైఫ్ ఎస్ 7 ఎఫ్ఐఎం రోబోటిక్ రేడియో సర్జరీ సిస్టమ్‌ని పరిచయం చేసింది ఇందులో భాగంగా క్యాన్సర్ క్యాన్సర్ కాని కణితులకు ఖచ్చితమైన చికిత్సా విధానాన్ని అందిస్తోందని సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజీ డాక్టర్ మహదేవ్ పోతరాజు, చెప్పారు. సైబర్‌నైఫ్ సిస్టమ్ ప్రవేశం క్యాన్సర్ సంరక్షణ టెక్నాలజీలో ఒక గొప్ప క్షణాన్ని సూచిస్తుందని, దక్షిణాసియాలో ఈ అద్భుతమైన టెక్నాలజీని ప్రవేశపెట్టిన మొట్టమొదటి సంస్థ అపోలో క్యాన్సర్ సెంటర్ అవడం ద్వారా, ఇది కొత్త మైలురాయిని చేరుకుందన్నారు. సైబర్‌నైఫ్ ఎస్ 7 ఎఫ్ఐఎం సిస్టమ్ అనేది క్యాన్సర్ మరియు క్యాన్సర్ కాని కణితులకు మరియు రేడియేషన్ థెరపీని సూచించే ఇతర పరిస్థితులకు నాన్-ఇన్వాసివ్ చికిత్స. ఇది మెదడు, ఊపిరితిత్తులు, వెన్నెముక, ప్రోస్టేట్ మరియు పొత్తికడుపు క్యాన్సర్‌లతో సహా శరీరం అంతటా ఉన్న పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగించబడుతుందన్నారు. శస్త్రచికిత్స చేయలేని లేదా శస్త్రచికిత్స ద్వారా సంక్లిష్టమైన కణితులు ఉన్న రోగులకు శస్త్రచికిత్సకు ప్రత్యామ్నాయంగా ఉండవచ్చునని చెప్పారు. గతంలో రేడియేషన్‌తో చికిత్స పొందిన రోగులు, మెటాస్టాటిక్ గాయాలు లేదా పునరావృత క్యాన్సర్‌లు ఉన్నవారు కూడా సైబర్‌నైఫ్ చికిత్సను పొందవచ్చునని వివరించారు.

జగనన్న పథకాలతో పేదలకు లబ్ధి

విశాలాంధ్ర - కరప : జగనన్న పథకాలతో పేదల లబ్ధి పొందుతున్నారని ఎంపీపీ పెంచే లక్ష్మీ సత్తిబాబు పేర్కొన్నారు. కరప మండలం పాతర్ల గడ్డ గ్రామంలో సర్పంచ్ ఏసుబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జడ్పిటిసి వై సుబ్బారావు పాల్గొని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. మండల వైసిపి పార్టీ అధ్యక్షుల చింత ఈశ్వరరావు, ఈఓ ఆర్డి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, నక్క సత్తిబాబు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

దాళ్వాపై వరి రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి-2 రైతు భరోసా కేంద్రంలో రైతులకు ముందస్తు దాళ్వా వరి సాగుపై అవగాహనా సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రైతులకు మండల వ్యవసాయ అధికారి జి. కుమార్ బాబు 120 రోజులు పంట కాలం వరి రకాలు ఎంటీయు 1121(శ్రీధృతి), ఎంటీయు 1156(తరంగిని) లను డిసెం బర్ మొదటి

వారంలోపు నారుమడులు వేసుకుని మార్చి 31లోపు పంట కోతకు వచ్చేలాగా రైతులు ముందస్తుగా దాళ్వా వరి సాగుకు సిద్ధం కావాలని కోరారు. సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతులు నాగులపల్లి సూర్యనారాయణ (అబ్బులు), చీకట్ల భైరవ స్వామి, రాయపురెడ్డి నాగు, విఎఎ బి వినీత పాల్గొన్నారు.

సంక్షేమ సారధిని మళ్ళీ గెలిపించండి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తోన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక 6 డివిజన్ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ప్రదర్శన బోర్డును ఎమ్మెల్యే ద్వారంపూడి

ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మార్కెట్‌కమిటీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంతంగా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి నేరుగా బ్యాంకు ఖాతాల్లో సంక్షేమ పథకాల సొమ్మును జమ చేస్తోన్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రిని మరోసారి గెలిపించుకుంటే పేదల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం ఏసుబాబు, స్థానిక నాయకులు తెలుగు రామకృష్ణ, జార్జి, సారధి, అంజిబాబు, రెడ్డి, నందకుమార్, తొంపల తాతారావు, సిగల మధు, బత్తిన రాజు తదితరులు పాల్గొన్నారు.